నీ ప్రశ్నలు నీవే ఎవ్వరో బదులివ్వరుగా నీ చిక్కులు నీవే ఎవ్వరూ విడిపించరుగా

ఏ గాలో నిన్ను తరుముతుంటే అల్లరిగా ఆగాలో లేదో తెలియదంటే చెల్లదుగా

పది నెలలు తనలో నిన్ను మోసిన అమ్మైనా అపుడో ఇపుడో కననే కనను అంటుందా

ప్రతి కుసుమం తనదే అనదే విరిసే కొమ్మైనా గుడికో జడకో సాగనంపక ఉంటుందా

బతుకంటే బడి చదువా అనుకుంటే అతి సులువా పొరబడినా పడినా

జాలిపడదే కాలం మనలాగాఒక నిమిషం కూడా ఆగిపోదే నువ్వొచ్చేదాకా

అలలుండని కడలేదని అడిగేందుకే తెలివుందా కలలుండని కనులేవని నిత్యం నిదరోమందా

గతముందని గమనించని నడిరేయికి రేపుందా గతి తోచని గమనానికి గమ్యం అంటూ ఉందా

వలపేదో వల వేసింది వయసేమో అటు తోస్తుందిద గెలుపంటే ఏదో ఇంత వరకు వివరించే ఋజువేముంది

సుడిలో పడు ప్రతి నావ చెబుతున్నది వినలేవా..

పొరబాటున చేజారిన తరుణం తిరిగొస్తుందా ప్రతి పూటొక పుటగా తన పాఠం వివరిస్తుందా

మన కోసమే తనలో తను రగిలే రవి తపనంతా కనుమూసిన తరువాతనే పెను చీకటి చెబుతుందా

కడ తేరని పయనాలెన్ని పడదోసిన ప్రయాణాలెన్ని

అని తిరిగేశాయా చరిత పుటలు వెనుజూడక ఉరికే వెతలు

తమ ముందు తరాలకు స్మృతుల చితులు అందించాల ప్రేమికులు

ఇది కాదే విధి రాత అనుకోదేం ఎదురీత

పది నెలలు తనలో నిన్ను మోసిన అమ్మైనా అపుడో ఇపుడో కననే కనను అంటుందా

ప్రతి కుసుమం తనదే అనదే విరిసే కొమ్మైనా గుడికో జడకో సాగనంపక ఉంటుందా

బతుకంటే బడి చదువా అనుకుంటే అతి సులువా పొరబడినా పడినా

జాలిపడదే కాలం మనలాగా ఒక నిమిషం కూడా ఆగిపోదే నువ్వొచ్చేదాకా....

www.telugulyrics.org